


మే డే స్ఫూర్తితో 4 లేబర్ కోడ్ల రద్దుకై కార్మికుల ఉద్యమించాలి


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 22 ఏప్రిల్ , 2026 | పేజీలు : 06


# కష్టానికి మారుపేరు వడ్డెరలు

### వడ్డెరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అండ

### నామినేటెడ్ పోస్టుల్లో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కష్టానికి మారుపేరు వడ్డెరులని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎంఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వడ్డెరులు నిరంతరం కష్టపడి పనిచేసే తత్వం కలిగిన వారని, చిన్న చిన్న కాంట్రాక్టు పనులతో పాటు వివిధ రంగాల్లో శ్రమించి జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. వడ్డెర సోదరుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డెరులకు రావలసిన పెండింగ్ బిల్లులన్నింటినీ విడుదల చేశామని తెలిపారు. వచ్చే నెలలో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో వడ్డెరులకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. వడ్డెరులకు సంబంధించిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే బాధ్యత తనదేనని మంత్రి అన్నారు.అలాగే నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న వడ్డెర సంఘం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ సమావేశంలో శ్రీ జగద్గురు ఇమ్మడి సిద్ధ రామేశ్వర స్వామి,నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,సభ అధ్యక్షులు అలకుంట్ల నాగరత్నం రాజు,రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్,ఎంబీసీ చైర్మన్ జరిపేటి జైపాల్,గోగుల సరిత,వేముల సుధాకర్,గుంజ శ్రీనివాస్,నలగొండ 18వ డివిజన్ కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీరాణి నాగరత్నం రాజు,ఆలకుంట్ల నాగరాజు,గుంజ రేణుక,ఓర్సు పెంటయ్య,ఓర్సు రమేష్,వెంకన్న,గుర్రం కుమారస్వామి,సూర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**2039 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుంది**

వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే పూర్తిగా విచ్ఛిన్నమైందని, ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం కల్లేనన్నారు. బిఆర్ఎస్‌లో ప్రస్తుతం పంపకాల కోసం కుటుంబంలోనే తండ్రికొడుకులు, అన్నాచెల్లెలు, మాఅల్లుడు మధ్య పోరు జరుగుతోందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీవ్ర నిరాశ,ఫ్రస్టేషన్‌లో ఉన్నారని, అందుకే నిన్న జరిగిన సమావేశంలో నోటికి వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. ముందు ఇల్లు చక్కదిద్దుకో తర్వాత పార్టీ పునర్నిర్మాణం గురించి ఆలోచించు అంటూ కెసిఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు.అబద్ధాలు చెప్పడంలో కెసిఆర్ ను మించిన వారు లేరని విమర్శించిన మంత్రి, గతంలో దళితుడే సీఎం,ఇంటికో ఉద్యోగం,దళితులకు మూడు ఎకరాల భూమి వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు.ఇలాంటి అబద్ధాలు లెక్కలేనన్ని ఉన్నాయన్నారు.జీవన్ రెడ్డి లాంటి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీకి చెందిన మహమ్మద్ నజీర్ కమార్తె అయానా ఆరోగ్యం బాగలేదని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ద్వార తెలుసుకున్న మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం 2లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్‌ఓసిని మంగళవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , మాజీ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ బొబ్బల శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ , కల్లెట్ల మారయ్య, ఐతరాజు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వైద్యం కోసం రూ. 1.50లక్షల అందజేత



**ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పల :** గట్టుప్పల మండలం తేరట్‌పల్లి గ్రామానికి చెందిన గౌరిగె మల్లయ్య కుమార్తె గౌరిగె అనూష అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం దృష్టికి తీసుకెళ్ళగా , ఆయన వెంటనే స్పందిచి సహాయం అందించారు. మెరుగైన వైద్యం కోసం రూ.లు 1లక్ష 50వేలు విలువైన ఎల్‌ఓసీ ముంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసిని మంగళవారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సహాయం అందించడంలో ఎమ్మెల్సీ సత్యం ముందుంటున్నారని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో సమస్యలపై నివేదికలు అందజేయాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

### మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం

### రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్నాం



# నేరేడుచర్ల మున్సిపాలిటీలో క్షుద్రపూజల కలకలం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని నర్సయ్యగూడెం కాలనీలో క్షుద్రపూజల కలకలం మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు కొప్పు గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం తమ ఇంటి లోపల మంత్రగాళ్లు మంత్రించిన రాళ్లను, గుమ్మడికాయ, పసుపుకుంకుమలతో కూడిన పదార్థాలను చెట్ల కింద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోపల వేశారని ఆరోపించారు. మమ్మల్ని భయ భ్రాంతులకు గురి చేస్తూ, మానసిక క్షోభను అనుభవించేలా చేస్తున్నారన్నారు. ఇలాంటివి గతంలోనూ మా ఇంటిలో పలుమార్లు ఉద్దేశపూర్వకంగా నే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఇలాంటి సంఘటన ఇంట్లో జరిగితే మా అమ్మ అకస్మికంగా మరణించారని అన్నా రు. మళ్లీ ఈ ఘటనతో కుటుంబంలో ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనలో ఉ న్నామన్నారు. తగు విచారణ జరిపి ఇలాంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.



## భాస్కర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** నల్లగొండ పట్టణం సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఏఐవైఎఫ్ యువజన నాయకుడు గుండెబోయిన భాస్కర్ ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు. ఆయన స్వయంగా వెళ్లి బాధితుని ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ప్రస్తుతము అందుతున్న వైద్య చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకుని అవసరమైతే మరింత మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ డే



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగర్ గ్రామంలో ఆదివారం అంగన్వాడీలో జరిగిన 'పోషణ పక్వాడా' , గ్రాడ్యుయెషన్ డే కార్యక్రమం గ్రామసర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో 5+ పిల్లలకి చిన్నారులకు ప్రిస్కూల్ సర్టిఫికెట్స్ సర్పంచ్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మల్లేశం, అంగన్వాడీ టీచర్లు బి.సుజాత, ఎం.రేణుక, కే.మంజుల, టి.సావిత్రి ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా జనగణన



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** జనగణన పకడ్బందీగా నిర్వహించాలని తహశీల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్‌పి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న జనగణన 2027 శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడుతూ దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనలో జనగణన అత్యంత కీలకమైనదన్నారు. మొదటి విడతలో భాగంగా శిక్షణ పొందుతున్న 40 మంది ఎన్యుమనేటర్లు, సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. అనంతరం సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఓ నవీన్, ట్రైనర్లు శ్రీనివాస్, యూసఫ్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మిర్యాలగూడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేములపల్లి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు రూ.60,06,960 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబాకర్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పంపిణి చేసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తు అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుండడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందిస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతను మత్తుకు బానిసలు చేసి ఆటలాడుతున్న నాయకులు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశంలో, రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి, మత్తు పదార్థాలు, మద్యం అమ్మకాలు సాగుతుంటే చోద్యం చూస్తూ యువతనుఆ మత్తులో మునిగేలా చేసి, రాజకీయ నేతలు తమ ప్రభుత్వాల వైఫల్యాలను కప్పిపుచ్చుతున్నాయని ప్రగతిశీల యువజన సంఘం పి.వై.ఎల్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీ నారాయణ ఘాటుగా విమర్శించారు పి.వై.ఎల్. యాదాద్రిభువనగిరి జిల్లా 9వ మహాసభను మంగళవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. మహాసభ ముందు బిగిపిడికిలి జండాను సంఘం జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి హాజరై నేటి పాలకులు యువతను చైతన్య వంతులుగా తీర్చిదిద్దాల్సింది పోయి, వారిని మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల ఊబిలోకి నెట్టి తమ అధికారాన్ని కాపాడుకుంటున్నారని ఆరోపించారు. ఏ.ఐ.కె.ఎం.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి ఉపాధ్యక్షులు ఆర్.జనార్దన్, సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, కోశాధికారి డి.రవి పాల్గొన్నారు.

# నేడు పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని 220/132/33 కేవీ టీక్యాతండా విద్యుత్ సబ్ స్టేషన్‌లో బస్ మెయింటెనెన్స్ వర్క్ ఉన్నందున 33/11 కేవీ మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్, ఇందిరమ్మ కాలనీ సబ్ స్టేషన్, ఈదులగూడ సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని ఫీడర్లకు నేడు ఉదయం 7గంటల నుంచి 10.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ డీఈ శ్రీనివాసచారి మంగళవారం తెలిపారు. మిర్యాలగూడలోని ఏడుకోట్లతండా, ఆర్‌సీ గూడెం, బైపాస్, యాద్గార్‌పల్లి ఏజీఎల్, బంగారుగడ్డ, సీతారాంపురం, డాక్టర్స్ కాలనీ, హౌసింగ్‌బోర్డు, అశోక్‌నగర్, శాంతినగర్, గాంధీనగర్, హనుమాన్‌పేట, వాసవీనగర్, అశోక్‌నగర్, కృష్ణమానసకాలనీ, ఇందిరమ్మ కాలనీ, విద్యానగర్, కాల్వగట్టు, వాల్యతండా, అగ్రిగోల్డ్, ఈదులగూడెం, శ్రీనగర్ కాలనీ, యాద్గార్‌పల్లి ఏజేఎల్, ఉట్లపల్లి ఇండస్ట్రీయల్, ఈదులగూడెం, చైతన్యనగర్, రాంనగర్, కలల్‌వాడ, రాజీవ్‌నగర్, భాగ్యనగర్ కాలనీ, తాళ్లగడ్డ, షాబునగర్, ఇస్లాంపురం, ప్రకాశ్‌నగర్, బాపూజీనగర్, ఎఫ్‌సీఐ తదితర ప్రాంతాల్లో విదుయత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, కావునా గృహ, వాణిజ్య, ఇండస్ట్రీయల్ వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సినేషన్



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** భవిష్యత్‌లో మహిళలకు వచ్చే సర్వికల్ క్యాన్సర్, ముఖద్వార క్యాన్సర్ మహమ్మారిని నివారించడంలో ఈ హెచ్‌పివి టీకా రక్షణ కవచంలా పనిచేస్తుందని సర్పంచ్ చెనగాని సాంబయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బాలికల ఆరోగ్య సంరక్షణలో ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థినులకు టీకా వేయించే కార్యక్రమంను చేపట్టారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదలకు చల్లటి నీరు, పెరుగన్నం అందించడం గొప్ప విషయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వేసవికాలంలో పట్టణానికి వచ్చే పేదలకు చల్లటి తాగునీటితోపాటు పెరుగన్నం అందించడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బీఎల్ఆర్ బ్రదర్స్ సహకారంతో పట్టణంలోని పలు కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆయన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో పట్టణానికి వచ్చే ప్రజల దాహం తీర్చేందుకు పట్టణంలోని ఏడు ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా పట్టణంలో ప్రతిరోజు 3వేల మందికి ఉచితంగా పెరుగన్నం అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదకర రసాయన పరిశ్రమలను తరలించాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని గ్రామాలలోని ప్రజల ప్రాణాలకు ముప్పుగా నడుస్తున్న రసాయన పరిశ్రమలను తక్షణమే తరలించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పోచంపల్లి మండలం పరిధిలోని దోతిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దోతిగూడెం, అంతమ్మగూడెం రసాయన పరిశ్రమలతో ప్రజల ప్రాణాలకు హాని ఉందని వాయు భూగర్భ జల కాలుష్యానికి కారణమవుతున్నాయని తక్షణమే తొలగించాలని కోరుతూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన కెఎల్‌ఎన్ విద్యార్థులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల కరస్పాండెంట్ బి.కిరణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. కె.చరణ్ ఆల్ ఇండియా 351వ ర్యాంకు, కె.శివచరణ్ 7577వ ర్యాంక్ సాధించారని, సీహెచ్.మౌనిక, ఎస్‌కె.ఆస్మా, బి.చాణక్య, పి.శ్రీవల్లి, ఎన్.మనస్విని, ఎల్.హేమలతలు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమన్నారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్.రెడ్డి, హనుమంతరెడ్డి, చైతన్యలు అభినందించారు.

## విద్యుత్ ఎర్తులకు నీళ్లు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అడ్డగూడూరు మండలకేంద్రంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఎర్తులకు కరెంటు మరియు పంచాయతీ వారు నీళ్ళు పోసారు. ఎర్తులకు నీరు పోయడం వల్ల కరెంటు మంచిగా సరఫరా అవుతుందని అందుకే తగు చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.

# విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి



ప్రజాపక్షం/మోతె : విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి ఘటన సోమవారం రాత్రి మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ అజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కూడలి జిపిఓ సుధాకర్, మోతె స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు ఇసుక అక్రమ రవాణా జరగకుండా సూర్యాపేట ఖమ్మం జిల్లాల మధ్య పికెట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కాకరవాయి నుండి కూడలి వైపుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపగా ట్రాక్టర్ డ్రైవర్ తన ట్రాక్టర్‌ను ఆపకుండా అతివేగంతో నడుపగా కానిస్టేబుల్ తన బైక్‌పై చేధించి ట్రాక్టర్ ఇసుక రవాణాకు సంబంధించి కాగితాలు అడుగగా డ్రైవర్ కాగితాలు చూపకుండా తన తోఉన్న మరో ఇద్దరు వ్యక్తులు విధులలో ఉన్న కానిస్టేబుల్‌ను ముగ్గురు కలిసి చేతులతో కొట్టి దాడి చేసి కింద పడవేసి పారిపోయినట్లు చెప్పారు. వెనుక నుంచి మరోవ్యక్తి కారులో వచ్చి సోలిపురం గ్రామ సర్పంచ్‌ని ట్రాక్టర్ ఎందుకు ఆపుతున్నావని దురుసుగా ప్రవర్తించాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. రాయికుంట తండ భూక్యా మధు, భూక్యా శ్రీకాంత్, నూనావత్ అశోక్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# గ్రామ పంచాయతీలో ఎలాంటి దుర్వినియోగం జరగలేదు

ప్రజాపక్షం/చివ్వెంల : మండలంలోని అక్కలదేవి గూడెం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు గ్రామ సర్పంచ్ ఎ. అంజయ్యతోపాటు వార్డు సభ్యులు ఎంపిడిఓకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం ఎంపిఓ దయాకర్ యాదవ్ విచారణ చేశారు. గ్రామ పంచాయితీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శి కె. మల్లయ్యను విచారించడంతోపాటు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఎంపిఓ దయాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఎక్కడా తేలలేదన్నారు. గ్రామ పంచాయితీలో డబ్బులు తీసుకొనుటకు నోట్ 5 ద్వారా 15వ ఫైనాన్స్ నుండి ఎంబిలకు సర్పంచ్ అనుమతితోనే నిధులు డ్రా చేసినట్లు తెలిపారు.

# నా భూమికి రక్షణ కల్పించాలని వినతి



ప్రజాపక్షం/మోతె : మండలంలోని నేరేడువాయి గ్రామానికి చెందిన ముప్పాని శ్రీరామ్‌రెడ్డి తన స్వంత వ్యవసాయ భూమిలో నుండి కొంత మంది అక్రమంగా పశువులను, నిత్యం వాహనాలను తోలుతూ తమ పంటకు నష్టం కలిగిస్తున్నారని తగు రక్షణ కల్పించాలని కోరుతూ మంగళవారం ఆయన తహశీల్దార్ యం. వెంకన్న, ఎస్‌ఐ అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేరేడువాయి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 34, 35, 36లలో గల సుమారు 7 ఎకరాల 7 గుంటల వ్యవసాయ భూమి నందు పక్క భూమి రైతులు కావాలనే పశువులను, ఇతర వాహనాలను తోలుతూ తమ పంటకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. వీరిపై తగు చర్యలు తీసుకొని తమ భూమికి రక్షణ కల్పించాలని కోరారు.

# గ్రామ పంచాయతీ కార్మికులపై వేధింపులు సరికాదు

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : గ్రామ పంచాయితీ కార్మికులపై వేధింపులు సరికాదని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు గ్రామీణ హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 20 సంవత్సరాల నుండి గ్రామ పంచాయితీ కార్మికులు గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తున్నటువంటి కార్మికులపై మండలంలో వివిధ గ్రామాల్లో కార్మికులపై దురుసుగా మాట్లాడడం రాజకీయంగా వాళ్లని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వారిపై వేధింపులు ఆపకపోతే పెద్దఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికులు రణపంగ వెంకన్న, రణపంగ శ్రీనివాసు, బొల్లం నాగరాజు, మామిడి నారాయణ, రణపంగ సైదులు, హమాలీ కార్మికులు బుచ్చిరాములు, ముత్తయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.



# పెద్దాయన లేని మొదటి పుట్టిన రోజు జరుపుకోవడం బాధగా ఉంది

**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పెద్దాయన (మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి) లేని మొదటి పుట్టిన రోజు జరుపుకోవడం మనసుకు బాధగా ఉందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేడు తన జన్మదిన వేడుకల సందర్భంగా తన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కేక్ కటింగ్‌లు, బాణా సంచాలు పేల్చవద్దని వీలైతే సేవా కార్యక్రమాలు చేపట్టి నిరాడంబరంగా జరుపుకోవాలని సూచించారు. గత 30 సంవత్సరాలుగా ప్రతి జన్మదినోత్సవాన్ని నా అభిమాన నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి నిర్వహించుకున్నానని గుర్తు చేశారు. దామన్న పుట్టిన రోజు అయినా తన పుట్టినరోజు అయిన ఒకేలా నిర్వహించుకున్నామని అలాంటిది ఆయన లేకుండా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం బాధగా ఉందన్నారు. అందుకే దామన్న తన జీవితమంతా ప్రజాసేవకు పాటుపడ్డారని ఆయన బాటలో నడుస్తూ తన పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బిసిల పట్ల బిజెపి మనసులు మార్చాలి - లింగంగౌడ్



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బీసీల పట్ల బీజేపీ మనసు మార్చాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మంగళవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి బీసీ బిల్లు పెట్టాలని, జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఎంతో వెనుకబడి దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని, బీసీ ప్రధానిగా నరేంద్రమోడీ ఉన్నా బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. డిలిమిటేషన్ బిల్లు పట్ల ఉన్న హడావుడి బీసీ బిల్లు పట్ల ఎందుకు లేదన్నారు. చట్టసభల్లో బీసీలకు 33శాతం రిజర్వేషనుల అమలు చేస్తేనే ఈ దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, ఉరిబండి శ్రీనివాస్‌యాదవ్, కుమ్మరికుంట్ల సుధాకర్, సయ్యద్ ఫరూక్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాపక్షం/నడిగూడెం: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శెట్టి రజినిని మంగళవారం ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు సంబంధించి వివిధ అంశాలలో ముందుండి విజయవంతంగా పూర్తి చేస్తున్న నేపథ్యంలో ఆమెను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులను అభినందించారు. అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. రజిని గతంలో సావిత్రిబాయి పూలే అవార్డును అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రజిని చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సూరయ్యకు సన్మానం

ప్రజాపక్షం/నడిగూడెం: నడిగూడెం తహసిల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సొంపంగు సూరయ్యను సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కోదాడ నియోజకవర్గ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి జిల్లా గౌరవ సలహాదారులు చింతబాబు మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుంచి అంచె అంచెలుగా ఎదిగి తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు సొంపంగు వెంకటయ్య, మండల అధ్యక్షులు చారాల వెంకటచారి, మండల కార్యదర్శి వీరబోయిన సైదులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్‌టి విద్యార్థులకు 57 సీట్లు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : 2026/27 విద్యాసంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబుల్ పథకం కింద సూర్యాపేట జిల్లాకు 57 సీట్లు మంజూరైనట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి పథకం యందు 3వ తరగతిలో (29), 5వ తరగతికి (14), 8వ తరగతికి (14) సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాకు చెందిన గిరిజన తెగలకు చెందిన లంబాడ, ఎరుకల విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ. 07.05. 2026, సాయంత్రం 5.00 గంటల వరకు అని పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలు తేదీ.22.04. 2026 నుంచి 29.04.2026 వరకు సూర్యాపేట జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం, రూం నెంబర్ ఎఫ్5, మొదటి అంతస్తు నందు ఉచితముగా పొందాలన్నారు. ఆధార్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ప్రస్తుతం చదువుతున్న పాఠశాల యొక్క బోనఫైడ్, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, పాస్‌ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గిరిజన విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చివరి తేదీ తదుపరి తర్వాత వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవని స్పష్టం చేశారు.

# ముగిసిన కో-ఆప్షన్ సభ్యుల దరఖాస్తులు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యుల(4) ఎన్నిక దరఖాస్తు గడువు ముగిసే సమయానికి 6 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ అంజన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగి ఉన్న ఇద్దరు (2) జనరల్ సభ్యులకు గాను బండారు ప్రకాష్ రెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, మహిళా సభ్యులు (2) కు గాను సంగెం లలిత, బోడ రమాదేవి మొత్తం (4) నామినేషన్లు వేశారు. అల్పసంఖ్యాక వర్గానికి చెందిన ఇద్దరు సభ్యులకు గాను జనరల్ సయ్యద్ ఏజాస్, మహమ్మద్ రసూల్ బీ నామినేషన్ సమర్పించినట్లు వివరాలు వెల్లడించారు. మైనార్టీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం కానున్నట్లు తెలుస్తోంది. జనరల్ అభ్యర్థులకు పోటీ ఉంది.

# సిఇఒపై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/త్రిపురారం: ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న త్రిపురారం ప్రాథమిక సహకార సంఘం సీఈఓ నరసయ్యపై చర్యలు తీసుకోవాలని బిజెపి నల్లగొండ పార్లమెంటరీ మీడియా కన్వీనర్ కిలారు సైదయ్య డిమాండ్ చేశారు. త్రిపురారం,బెజిక్కల్,చెన్నైపాలెం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో పాటు తాలు,తరుగు పేరుతో రైతుల నుంచి అదనపు ధాన్యం తీసుకుంటున్నారని ఆరోపించారు. నెలరోజులు గడిచినా కాంటాలు నిర్వహించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడం,తాలు పట్టే యంత్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులకు అదనపు భారం పడుతోందన్నారు. జిల్లా అధికారులు వెంటనే విచారణ చేసి సీఈఓపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# బిడ్డ భవిష్యత్‌కు హెచ్‌పివి టీకా రక్షణ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హెచ్‌పివి టికా 14 సంవత్సరాల యువతిలకు రక్షణ కవచమని మండల వైద్యాధికారి వేణుగోపాల్ నాయక్ తెలిపారు. మంగళవారం బాలికల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హ్యూమన్ పాపిలో మా వైరస్ టీకా కార్యక్రమాన్ని మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ హెచ్‌పివి టీకాను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ టీకా గర్భాశయ, ముఖ క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఈ ఉచిత టీకాను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం సర్పంచ్ నందిగామ శ్రీనివాస్, సిహెచ్‌వో పద్మ, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఝాన్సీరాణి, ఉప సర్పంచ్ కాల్వ వీరేశ్వరరావు, వార్డు మెంబర్ చేకూరి వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఇందిర, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.






## ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎర్లీ బర్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ గణవేణి శ్రీనివాస్ అన్నారు. ఆస్తి, నల్లా పన్ను చెల్లింపులపై మంగళవారం అధికారులు, ఉద్యోగులతో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026/27 ఆర్ధిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను చెల్లింపుపై 5శాతం రాయితీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈనెల 30వ తేదీలోగా చెల్లించే పన్నుకై ఈ వర్తింపు లభిస్తుందన్నారు. ఇండ్ల యజమానులు నీటి పన్నును సకాలంలో చెల్లించాలని, వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యూవల్ చేసుకోవడం తోపాటు ఫీజు చెల్లించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు జ్ఞానేశ్వరి, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్




**ప్రజాపక్షం/మేళ్లచెరువు:** క్యాన్సర్ కారక వైరస్ నుండి రక్షణగా హెచ్‌పివి టీకా కల్పిస్తుందని రామాపురం సర్పంచ్ కొత్తపల్లి నాగుల్‌మీరా అన్నారు. మంగళవారం మండలంలోని రామాపురంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 14 సంవత్సరాలలోపు బాలికలకు హెచ్‌పివి టీకాను వేశారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ తొమ్మిది నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలకు హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకుంటే గర్భశాయ, క్యాన్సర్ రాకుండా నివారించగలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నిమ్మల వెంకటేష్, బి.రేణుక, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలికల భవిష్యత్తుకు భద్రత

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ కోసం టీకాలు వేయించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల ఆరోగ్య రక్షణలో ఈ టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహారావు, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన బరాబరి భూపతి అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ మహేష్ మంగళవారం భూపతి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ. 5వేలు ఆర్థిక సాయంగా అందజేయ డం జరిగింది. సర్పంచ్ పెండ్యాల వినోద్‌కుమార్, ఉప సర్పంచ్ సంపత్‌కుమార్, వార్డు సభ్యులు రమేష్, మోహన్ రెడ్డి, నవీన్‌గుప్త, మాతమ్మ, నగేష్, రమేష్, ఫౌండేషన్ మండల అధ్యక్షులు పరుశరాములు పాల్గొన్నారు.



# బుద్ధ తాత్వికతతో సమాజ మార్పు - బుద్ధునితో నా ప్రయాణం మహా నాటికకు ఆహ్వానం



**ప్రజాపక్షం/నందికొండ:** సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో రూపొందించిన బుద్ధునితో నా ప్రయాణం మహా నాటిక కరపత్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి నివాసంలో మట్టిమనిషి వేనేపల్లి పాండు రంగరావు,కవిరచయిత, గ్రంథాలయ ఉద్యమకారుడు కస్తూరి ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ మనిషి దుఃఖాలకు మూలం అతని కోరికలేనని బోధించిన గౌతమ బుద్ధుడు, పరమత సహనాన్ని ఆచరించిన కబీర్,సామాజిక సమానత్వం కోసం పోరాడిన జ్యోతిరావు పూలే ఈ ముగ్గురిని తన గురువులుగా భావించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని గుర్తు చేశారు.అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ రూపొందించిన ఈనృత్య గేయ నాటకం దేశవ్యాప్తంగా వివిధ భాషల్లో ప్రదర్శింపబడుతూ విశేష స్పందన పొందుతోందన్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ 24న సాయంత్రం 6 గంటలకు హాలియా పట్టణంలోని శ్లోక స్కూల్‌లో ఈ మహా నాటిక ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.శ్రీనివాస్,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.కొండల్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్,ప్రచార కమిటీ సభ్యులు మేదరి కిరణ్ కుమార్,ఆడెపు శివకుమార్,ప్రజా గాయకుడు కంచి శ్రీనివాస్,స్వతంత్ర బాబు,మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంపై దాడులను అరికట్టాలి



**ప్రజాపక్షం/త్రిపురారం:** సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టేందుకు కులాలు,పార్టీలకు అతీతంగా హిందువులు సంఘటితం కావాలని శ్రీశ్రీ శ్రీశ్రీనివాస నంద స్వామీజీ మహారాజ్ పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి త్రిపురారం మండలం పెద్ద దేవలపల్లి గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.ప్రతి గ్రామంలో హిందువుల ఐక్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.ఆర్ఎస్ఎస్ 100 ఏళ్లుగా హిందూ సమాజంలో చైతన్యం కలిగించే పనిని చేస్తోందని, ఆపద సమయంలో సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు.హిందూ ధర్మంపై జరుగుతున్న దాడుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రచారక్ రుషవర్ధన్,మహిళా ధార్మిక వేత్త ఉప్పల మౌనిక,గ్రామ సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి రాము,హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షుడు నల్లపురాజు దుర్గాప్రసాద్,లోకేష్ శర్మ,అశోక్ రెడ్డి,నరేష్,కళ్యాణ్,వినయ్,చాణిక్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# నందికొండలో జనసేన నేతల సేవా కార్యక్రమం




**ప్రజాపక్షం/నందికొండ:** మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సౌకర్యాన్ని దృష్టిలోఉంచుకుని జనసేన పార్టీకి చెందిన స్థానిక నాయకులు ప్రశంసనీయమైన కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రయాణికులు,స్థానిక ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు సిమెంట్ బల్లలను ఏర్పాటు చేశారు.మొత్తం సుమారు 20 బల్లలను పట్టణంలోని ముఖ్య ప్రదేశాలలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేశారు.ఈ సందర్భంగా జనసేన రాష్ట్ర నాయకుడు ఫణి మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి చిన్నచిన్న సదుపాయాల ద్వారా పెద్ద మార్పు తీసుకురావాలని తమ ఉద్దేశమని తెలిపారు. రోడ్ల పక్కన, బస్ స్టాప్ ప్రాంతాల్లో ఈ బల్లలు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు ఎండ,వర్షం సమయంలో కొంత ఉపశమనం పొందుతారని చెప్పారు. స్థానిక ప్రజలు ఈకార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత చేపట్టాలని కోరుతున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు రాందాస్,గణేష్ తంగరాజు, నాగవర్ధన్,కుదరత్ రెహమాన్, నాగార్జున పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన జీవనం

**ప్రజాపక్షం/త్రిపురారం:** అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ అన్నారు.మంగళవారం మండలంలోని సత్యంపాడు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ప్రతి మహిళ పిల్లలు పోషణ లోపానికి గురికాకుండా సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. పిల్లల శారీరక మానసిక భాష,మే తో సామాజిక నైపుణ్యాలను అంగన్వాడీలలో ఆటపాటల ద్వారా పెంపొందించవచ్చని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఇస్లావత్ పావని హనుమంత్,ఉప సర్పంచ్ బాలు నాయక్,పంచాయతీ సెక్రెటరీ మమత,ఇస్లావత్ విజయ,ఏఎన్‌ఎం జ్యోతి పాల్గొన్నారు.



## కరపత్రాల ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గుండాల;** ఈ నెల 28న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటి సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మండల అధ్యక్షులు పొడిశెట్టి వెంకన్న ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారంపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఈసిసిఈ గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ యాకుబ్ పాషా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌పాల్, అంగన్‌వాడీ టీచర్లు జీవాన్ని, నిర్మల, ఏఎన్‌ఎం రేణుక, ఆశాలు లావణ్య, అటెండర్ చంద్రయ్య, ఆయాలు సుశీల, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలి



**ప్రజాపక్షం/నిడమనూరు:** గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిడమనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం సూచించారు,పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ముకుందాపురం సెక్టార్ పరిధిలోని ఎర్రబెల్లి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి,ఏసిడిపిఓ సువర్ణ, సూపర్వైజర్ ఫరీదాబేగం, సర్పంచ్ అయితగోని మధు,పంచాయతీ కార్యదర్శి మురళి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసంతి పాల్గొన్నారు.

## చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు



**ప్రజాపక్షం/నందికొండ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండో రోజు నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల బాలుర పాఠశాలలో వివిధ సాంస్కృతిక,విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమాల్లో క్విజ్,చిత్రలేఖనం,వ్యాసరచన,వక్తృత్వం,కవితా పఠనం, నృత్య పోటీలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికితీశారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడం అవసరమని అన్నారు.

## ధర్మ టీచర్స్ యూనిట్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గుండాల;** ధర్మ టీచర్స్ యూనిట్ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ధర్మ టీచర్స్ యూనిట్ క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టిపియూఎస్ గుండాల ప్రెసిడెంట్ రామకృష్ణ, డిటియూ గుండాల ప్రెసిడెంట్ లింగయ్య, పిఆర్‌టియూ మండల సెక్రటరీ రాజు, టిఎస్‌యూటిఎఫ్ మండల సెక్రటరీ వెంకటేష్, హెచ్‌ఎం వీరేశం, కృష్ణయ్య, రవి, సిఆర్‌పి లింగయ్య, డిటియూ రాష్ట్ర కో కన్వీనర్ సుధాకర్, కో కన్వీనర్ యాదగిరి, రామనర్సయ్య పాల్గొన్నారు.





## జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంచండి

**ప్రజాపక్షం/నకిరేకల్:** చిన్నపిల్లలను జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచి తృణధాన్యాలతో ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారాన్ని ఇవ్వాలని గ్రామ సర్పంచ్ నోముల కృష్ణవేణి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాలెం గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. చిన్నారులకు పౌష్టికాహారాన్ని ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని,అంగన్వాడి టీచర్ వంటే పాక మంగ,ఆశా వర్కర్లు జ్యోతి,ధనమ్మ, అనిత, గర్భిణీలు,బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## సిబిసిఐడి విచారణ జరపాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రముఖ సింగర్ మంగ్లీ ఆమె సోదరుడు శివ చౌహాన్‌లు రమావత్ మధు నాయక్‌లతో కలిసి చేసిన భారీ ఆర్థిక కుంభకోణానికి సంబంధించి విస్తుపోయే నిజాలను బాధితుడు రమావత్ రమేష్ సాక్ష్యాధారాలతో సహా వెల్లడించారని, ఈ కుంభకోణంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటి (ఆర్‌టిఐఎస్ఎస్) జాతీయ అధ్యక్షులు కేతావత్ బాబురామ్ స్పందిస్తూ బాధితుడికి న్యాయం జరిగే వరకు నిందితులను వదిలిపెట్టే ప్రసక్తి లేనది మంగళవారం హెచ్చరించారు.

## బానోతు హుస్సేన్‌కు గౌరవ డాక్టరేట్

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని నూర్జన్‌పేటకు చెందిన బానోతు హుస్సేన్‌కు రాజస్థాన్‌లోని సన్‌రైస్ యూనివర్సిటి వారు పిహెచ్‌డి పూర్తి చేసుకున్నందుకుగాను గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రూపామ్ జైన్ పర్యవేక్షణలో ఆయన పరిశోధన సాగించారు. ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్‌లో కౌన్సలర్‌గా, ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన పిహెచ్‌డి పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు, మిత్రులు ఆయనను అభినందించారు.

## మహా అన్నదానం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 30న మట్టపల్లి శ్రీలక్ష్మి నర్సింహస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా మట్టపల్లి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు రజక అన్నదాన సత్రంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య తెలిపారు. హుజూర్‌నగర్ పట్టణంలోని చిలకరాజు దశరథ నివాసంలో మంగళవారం జరిగిన మట్టపల్లి రజక సత్రం కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా స్వామి వారి కళ్యాణం సందర్భంగా రజక కులబంధువుల సహకారంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో రజక కులస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్, గూడెపు నాగలింగం, ఇందిరాల రామృష్ణ, కిషోర్, ఉషశ్రీ పాల్గొన్నారు.



## మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలి



**ప్రజాపక్షం/నకిరేకల్:** రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిబంధనలు పాటిస్తూ ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి టి.వెంకటేష్ సూచించారు.మంగళవారం నకిరేకల్ మండలం తహశీల్దార్ కార్యాలయంలో డీటీసీఎస్ నకిరేకల్ అధికారులతో కలిసి రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మండలంలోని పీఏసీఎస్ కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని,రైతులకు అన్ని సదుపాయాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్ర నిర్వహకులకు ఆదేశించారు. కొనుగోళ్లకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులు తడి లేకుండా ధాన్యాన్ని బాగా ఆరబెట్టి కేంద్రాలకు తీసుకురావాలని,దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలనిసూచించారు.ఈకార్యక్రమంలో తహాశీల్దార్ యశ్వంత్ రాజ్,డిటిసిఎస్ జ్యోతి,మండల గిర్దావర్ కుమార్ రెడ్డి,రైస్ మిల్లర్స్ యజమాన్యం పాల్గొన్నారు.

## ఎస్‌సి హోదా తొలగింపు నిర్ణయాన్ని రద్దు చేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈ నెల 24న హైదరాబాద్‌లోని వైఎంసీఏలో అఖిలభారత క్రిస్టియన్ ఫడరేషన్ (ఏఐసీఎఫ్)ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్‌మాదిగ,ఏఐసీఎఫ్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త పి.డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రైస్తవ మతంలోకి మారిన ఎస్‌సిలకు ఎస్‌సి హోదా తొలగించే అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 24న ఏఐసీఎఫ్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు ఎంఆర్‌పిఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు.నల్లగొండ జిల్లా నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం,ఏఐసీఎఫ్ నల్లగొండ నియోజకవర్గ సమన్వయకర్త మాతంగి ఆనందయ్య,సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు యాచారం యాకోబు,కమిటీ సభ్యులు మేడి లక్ష్మయ్య,వారణాసి ఆనంద్ పాల్గొన్నారు.

## కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశం



**ప్రజాపక్షం/చండూరుః** ఎండలు తీవ్రంగా ఉన్న కారణంగా ఉపాధి హామీ పని కూలీలు అతి జాగ్రతగా ఉండాలని కూలీలకు ఎంపిడిఓ బండారు యాదగిరి పలు సూచనలు చేశారు. మంగళవారం ఆయన మండలంలోని చామలపల్లి , గుండ్రపల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలలో స్వయంగా మాట్లాడుతూ వారికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడం వలన ఉదయం 7గంటలకే పని ప్రదేశానికి చేరుకొని పని ప్రారంభించాలని అన్నారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందబాటులో ఉంచాలని తెలిపి ప్రతి కూలీకి ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదే విధంగా నర్సరీలను పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా ప్రతి మొక్కకు సంవృద్ధిగా నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ కోటి , చామలపల్లి సర్పంచ్ ముది గొండ ఆంజనేయులు , గుండ్రపల్లి సర్పంచ్ ఉజ్జిని ఉషాఅనిల్‌రావు , పంచాయితీ కార్యదర్శులు , ఫీర్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## దేవరకొండలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో వర్షం కురవడంతో చెట్లు కూలీ ఇండ్లపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం కారణంగా దాదాపు 30 నిమిషాల పాటు పట్టణంలోని ప్రధాన రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షానికి తోడు వడగల్లు కురవడంతో ప్రజలు, వాహనదారులు భయభ్రాంతులకు గురయ్యారు. పట్టణంలోని ముత్యాలమ్మ వీధిలోని అంజాద్ ఇంటిపై భారీ ఈదురు గాలులకు వేప చెట్టు కూలడంతో ఇంటి సీలింగ్‌తో పాటు రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఘటన స్థలానికి చేరుకొని కూలీన చెట్టును తొలగించే పనులు చేపట్టారు.

**ప్రజాపక్షం/డిండి;** గుండ్లపల్లి (డిండి) మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన తెలికపాటి చిరుజల్లులు కురిశాయి. ప్రచంఢమైన ఈదురుగాలులు రావడంతో ఒక్క సారిగా వాతావరం చల్లబడింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రతతో ఉన్న ప్రజలకు వాతావరణం చట్టబడడంతో ఉపశమనం లభించింది. కానీ వాతావరణం ఒక్క సారిగా మారడంతో రైతులు మాత్రం భయాందోళన చెందుతున్న పరిస్థితి. వడగండ్ల వాన కురిస్తే కోతకు సిద్దంగా ఉన్న వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఐదంతస్తుల భవనం పై నుంచి జారి పడి వలస కూలీ మృతి

### నిర్మాణ పనుల్లో విషాదం..నల్లగొండలో ఘటన



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండహైదరాబాద్ రోడ్డుపై ఓల్డ్ వొడా ఫోన్ షోరూం పక్కన,సత్యా న్యూస్ స్టూడియో ఎదురుగా నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పనిలో భాగంగాపై అంతస్తులో పనిచేస్తున్న వలస కూలీ జారి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు జిల్లాకు చెందిన గోపయ్య (28)గా గుర్తించారు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు చిన్నారులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.కుటుంబ పోషణ కోసం వలస వచ్చి కూలి పని చేస్తుండగా ఈ విషాదం చోటుచేసుకోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే గోపయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈఘటనతో అక్కడ పనిచేస్తున్న ఇతర కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.నిర్మాణ ప్రదేశంలో సరైన భద్రతా చర్యలు లేకపోవడమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని మాలోతుతండా అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, చిరుధాన్యాలు, సిరి ధాన్యాలపై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నిహారిక మాట్లాడుతూ 0 నుంచి 6 సంవత్సరాలలోపు చిన్నారులకు నిత్యం తల్లిపాలతో పాటు పోషకాహారం అందించాలన్నారు. అంగన్‌వాడి కేంద్రంకు వచ్చే ప్రతి చిన్నారి ఆత్మ విశ్వాసంతో పాఠశాలకు సిద్ధం కావడమే లక్ష్యంగా అంగన్‌వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు ఎవరైనా దాతలు సహకారం అందించాలనుకుంటే పాంకుడి పోర్టల్ ద్వారా విరాళాలు సమర్పించవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు లక్ష్మి, ఝాన్సీరాణి, షబానా, నజీమా, యశోద, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డిఎస్‌పిగా ఆనంద్‌రెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డీఎస్పీగా తుమ్మ ఆనంద్‌రెడ్డి నియమితులయ్యారు. వికారాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఆయనను మిర్యాలగూడ డీఎస్పీగా నియమిస్తూ డీఐజీ బి.శివధర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్‌రాజు సీఐడీ విభాగానికి డీఎస్పీగా బదిలీ చేశారు. కాగా ఆనంద్‌రెడ్డి గతంలో దేవరకొండ డీఎస్పీగా, హాలియా, మిర్యాలగూడ సీఐగా పనిచేశారు. హాలియా ఎస్‌ఐగా పనిచేసిన ఆనంద్‌రెడ్డి నిబద్ధత కలిగిన అధికారిగా మంచి గుర్తింపు పొందారు.

## టైలరింగ్ శిక్షణ ధృవపత్రాలు అందజేత



**ప్రజాపక్షం /భువనగిరి :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సేర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పొవర్టీ) వారి సహకారంతో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ భువనగిరిలో ఏంపవరింగ్ రూరల్ ఎస్‌హెచ్‌జి మహిళా గార్మెంట్ కటింగ్ స్కిల్స్ ఫర్ స్కూల్ యూనిఫారమ్స్ నాలుగు రోజులు శిక్షణ పొందిన భువనగిరి, వలిగొండ, బీబీనగర్, యాదగిరిగుట్ట, రామన్నపేట, మోటకొండూరు, తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట వివిధ మండలలోని 200 మంది మహిళలకు శిక్షణ ధృపత్రాలు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టీ.నాగిరెడ్డి, అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి కే.జంగారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ మేడం, భువనగిరి ఏపీఎం మల్లేష్, ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం అలివేలు జనార్ధన్ మహిళలు పాల్గొన్నారు.

# గ్రామం మధ్యలోనే ప్రభుత్వ భవనాలు ఉండాలి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/మునుగోడు:** గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవనాలు గ్రామం మధ్యలోనే ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని 161 గ్రామపంచాయతీల్లో నిర్మించాల్సిన భవనాలు, నిర్మాణంలో ఉన్న పనుల పురోగతి, నూతనంగా మంజూరైన రోడ్ల పనులపై సమీక్ష నిర్వహించారు.గ్రామపంచాయతీ భవనాలను జనాభా ఆధారంగా గ్రేడ్లుగా విభజించి అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనాలు మునుగోడు క్యాంపు కార్యాలయం మాదిరిగా ఉండేలా అభివృద్ధి చేయాలని తెలిపారు.మునుగోడు నియోజకవర్గంలో మంజూరైన 58 పంచాయతీరాజ్ రోడ్ల పనుల్లో స్థానికులను భాగస్వామ్యం చేయాలని, ప్రమాదకర మూలమలుపులు లేకుండా నాణ్యతతో రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. నిధులు తీసుకురావడం తన బాధ్యత అని, పనులు నాణ్యంగా పూర్తి చేయడం అధికారుల బాధ్యత అని అన్నారు.ఈ సమావేశంలో నల్లగొండ పంచాయతీరాజ్ శాఖ ఈఈ గిరిధర్,డీఈ భాలుచందర్,డీఈ నాగేశ్వర రావు, ఏఈలు పాల్గొన్నారు.

**151 మంది విద్యార్థులకు నగదు బహుమతులు**

పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు మరోసారి ఆదర్శంగా నిలిచారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలోని 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం (2025/26)లో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 151 మంది విద్యార్థిని, విద్యార్థులకు మొత్తం రూ.24 లక్షల 50 వేల నగదు బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. మునుగోడు క్యాంపు కార్యాలయంలో నిర్వహిం చి ప్రథమస్థానం సాధించిన వారికి రూ.25 వేల, ద్వి తీయ స్థానానికి రూ.15 వేల, తృతీయ స్థానానికి రూ. 10 వేల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేశారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం కోదాడ మండలం తమ్మరబండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. జిల్లాలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 4లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందన్న అంచనా మేరకు జిల్లావ్యాప్తంగా 340కిపైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 25వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, సోమవారం ఒక్కరోజే 8900 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. గతంలో రోజుకు 5వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుండగా వరి కోతలు ఎక్కువ కావడంతో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశామని రోజుకు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని మౌళిక వసతులతోపాటు తేమ కొలిచే యంత్రాలు, టార్ఫలిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ వాజిద్‌అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం జనంపెల్లి బిఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నక్క నరేందర్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలోని జెపి గార్డెన్‌లో మంగళవారం జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవ రెడ్డి, పల్లివాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అర్హులు అందరికీ ఇండ్లు ఇస్తాం

## మోడల్ కాలనీలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## త్వరలో సిఎం చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని కనిగిరి శ్రీ సీతరామచంద్రస్వామి గుట్ట వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మోడల్ కాలనీలో మిగిలిన పనులను పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ అదేశించారు. మంగళవారం రామస్వామి గుట్ట వద్ద నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మోడల్ హౌసింగ్ కాలనీలో ఎలక్ట్రిసిటి, స్ట్రీట్ లైట్, గ్రీనర్, తాగునీరు, ఫైలాన్ స్తూపం స్థలాన్ని పరిశీలించి మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను అదేశించామన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హతలేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని స్పష్టం చేశారు. అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మ ంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావులేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, హౌసింగ్ పిడి సిద్దార్థ, హర్టికల్చర్ పిడి నాగయ్య, తహసిల్దార్ కవిత, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు

## నల్లగొండ జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లాలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు.జిల్లా పోలీస్ కార్యాలయం ముందు హైదరాబాద్ రోడ్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించగా,మొత్తం 412 మంది ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేయగా,వారు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తూ పట్టుబడ్డారు.వీరందరికీ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో తల గాయాలు ప్రధాన కారణమవుతున్నాయని,హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలిపారు.అందువల్ల ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాల్సిన అవసరం ఉందని సూచించారు.నిస్పెషల్ డ్రైవ్‌లో హెల్మెట్ లేకుండా పట్టుబడిన 412 మందిలో,పోలీసుల సూచన మేరకు 334 మంది తమ ఇళ్ల నుండి హెల్మెట్ తెప్పించుకొని ధరించి వెళ్లగా,మిగతా 78 మందికి మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి పంపించారు. ఇంకెవరైనా హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించడం మాత్రమే కాకుండా, అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణ భద్రత కోసం స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పా టించి, పోలీసులకు సహకరించాలని కోరారు.



